# COMMUNIST PARTY OF INDIA (MARXIST)
## Telangana State Committee
M.B.Bhavan, H. No.1-1-60/2, RTC 'X' Roads, Hyderabad -20.
Ph. 040- 27665011 /12, Fax : 27665013, Email-cpimtelangana@gmail.com


తేది: 22.04.2021

### వ్యాక్సిన్ వ్యాపారాన్ని ఆపాలి
## ప్రజలందరికీ ఉచిత టీకా అందించాలి

దేశ వ్యాపితంగా కరోనా మహమ్మారి తీవ్రస్థాయిలో విరుచుకుపడి ప్రజల ప్రాణాలు బలితీసుకుంటున్నది. ఒక్కరోజే 3 లక్షలకు పైగా కేసులు నమోదు కావడం దేశం ప్రమాదపుటంచులో ఉన్నదనే సంకేతం చూపుతున్నది. ఇప్పటికే కొన్ని రాష్ట్రాల్లో కరోనా మూడవ దశల్లో ఉందని వైద్య నిపుణులు ప్రకటించారు. ఈ నేపథ్యంలో కేంద్ర బీజేపీ ప్రభుత్వం వ్యాక్సిన్ ధరను మూడు రకాలుగా నిర్ణయించి వ్యాపారానికి పూనుకుంటున్నది. కేంద్రం చేస్తున్న ఈ వ్యాపారాన్ని సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తూ, వ్యాక్సిన్ ధర మొత్తాన్ని కేంద్రమే భరించి ప్రజలందరికీ ఉచితంగా వ్యాక్సిన్ వేయాలని డిమాండ్ చేస్తున్నది.

దేశ వ్యాపితంగా వ్యాక్సిన్, ఆక్సిజన్, బెడ్స్‌తో పాటు, రెమిడిసివర్ కొరత తీవ్రంగా ఉన్నది. ఒకవైపు కరోనా కేసులు, మరణాలు రోజురోజుకు విపరీతంగా పెరుగుతుంటే కేంద్రం మీనమేషాలు లెక్కపెడుతూ, రాష్ట్రాల మీద భారాలు వేయాలని ప్రయత్నిస్తున్నది. వ్యాక్సిన్ ధర కేంద్రానికి రు.150, రాష్ట్రాలకు రు.400, ప్రయివేటు ఆసుపత్రులకు రు600లుగా ప్రకటించి వ్యాపారానికి పూనుకున్నది. ఇది ప్రజల ప్రాణాలతో చెలాగాటమాడడమే. ఒకేదేశం, ఒకే చట్టమని ఊదరగొట్టే మోడీ ప్రభుత్వం ఒకే వ్యాక్సిన్, ఒకే ధర అని చెప్పకపోవడం శోచనీయం.

ఈ దుర్భర పరిస్థితుల్లో వ్యాక్సిన్ ధర మొత్తాన్ని కేంద్రమే భరించి, దేశ ప్రజలందరికీ ఉచితంగా టీకా వేయాలని, నిల్వ ఉన్న పీఎం కేర్స్ నిధులు ఈ విపత్తు సమయంలో ఖర్చు చేయాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేస్తున్నది. దీనికోసం రాష్ట్రాలన్నీ కేంద్రంపై పోరాడాలని విజ్ఞప్తి చేస్తున్నది.

**(తమ్మినేని వీరభద్రం)**
రాష్ట్ర కార్యదర్శి

### ఆశిష్ ఏచూరి మృతికి సంతాపం
**– బీవీఆర్, తమ్మినేని**

సీపీఐ(ఎం) అఖిల భారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి – ఇంద్రాణి మొజోంధర్ గారి పెద్ద కుమారుడు అశిష్ ఏచూరి (35) గత రెండు వారాలుగా కరోనా మహమ్మారితో పోరాడి ఈ రోజు ఉదయం మరణించడం పట్ల సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్ర దిగ్భ్రాంతికి గురైంది.

అశిష్ ఏచూరి మృతి పట్ల సీపీఐ(ఎం) పోలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తీవ్ర సంతాపాన్ని తెలియజేసారు. ఏచూరి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు.

**(జె బాబూరావు)**
**ఆఫీస్ కార్యదర్శి**